# హత్య కేసులో ఏడుగురు నిందితులకు జీవిత ఖైదు...

## కీలకతీర్పును వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి
## నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరు...
## జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల జూన్ 25 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్నా పద్మావతి బుధవారం కీలకతీర్పును వెల్లడించారు ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులకు యావజీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం నిద్యుత్తులైన ఏమనుండి ఏ సెవెన్ వరకు మృతుడు పడాల రాజారెడ్డి గాయపడిన పడాల చిన్న రాజారెడ్డి అందరూ ఒకే గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులస్తులు 15 జూన్ 2021 రాత్రి సుమారు 9 గంటల 40 నిమిషాలకు ఒక వివాహ కార్యక్రమం సందర్భంగా జరిగిన వాగ్వాదం ఈ దారుణ ఘటనకు దారితీసింది ఏవన్ సోంకే రమేష్ తన పరువుకు భంగం కలిగిందని భావించి పడాల రాజారెడ్డిని చంపాలని నిర్ణయించుకున్నాడు అతని కుటుంబ సభ్యులైన ఏ టు నుండి ఏ సెవెన్ వరకు ఉన్న నిందితులు కూడా ఈ దాడిలో పాలుపంచుకున్నారు %ఖ%1 సుంకే రమేష్ ఎటు సుంకే రాజు పారా కర్రలతో పడాల రాజారెడ్డి పై దాడికి పాల్పడగా మిగిలిన నిందితులు ఏ త్రి నుండి ఏ7 వరకు వారిని రెచ్చగొట్టి దాడికి సహకరించారు ఈ ఘటనలో తొలుత నిందితులు చంపాలనే ఉద్దేశంతో పడాల రాజారెడ్డి పై దాడి చేశారు అక్కడే ఉన్న పడాల రాజారెడ్డి తమ్ముడు పడాల చిన్నారెడ్డి ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతనిపై కూడా విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు గాయపడిన వారిని వెంటనే మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆర్మూర్ వద్ద అదే రోజు రాత్రి 11 గంటల 55 నిమిషాలకు పడాల రాజారెడ్డి మరణించాడు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోట్లు హాజరుపరచగా బుధవారం జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి ఏడుగురు నిందితులకు జీవిత ఖైదీతో పాటు జరిమానా విధించడం జరిగింది ఇందులో సుంకే రమేష్ సుంకే రాజు సుంకే రంజిత్ సుంకే సురేష్ సుంకే లక్ష్మి సుంకే రాజేశ్వరి వీరందరూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందినవారు వీరందరికీ ఒక్కొక్కరికి 3500 జరిమానా సుంకే దశరథకు 4000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూట్ వారు గృహంతో న్యాయవిచరణ న్యాయనిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడిన చేస్తారని చేసిన నేరానికి శిక్షలు తప్పవని ఇట్టి విషయాన్ని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు ఈ కేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించి నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె మల్లికార్జున్ దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే వెంకట్రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ శ్రీనివాస్ సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ టి రంజిత్ సి ఎం ఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



మెట్ పల్లి జూన్ 25 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల పట్టణాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 60 వేల రూపాయల విలువగల 52 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు అనంతరం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం లాంటిదని పేదవారు అత్యవసర చికిత్స పొందిన వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని ఇది నిరుపేద కుటుంబాలను అప్పుల బారిన పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి కార్యక్రమంలో ఎక్కువ నిధులు కేటాయించిందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలు రైతులు ఆనందంగా ఉండాలని ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ప్రయాణం నూతనంగా ఇందిరమ్మండ్ల పథకం రైతు భరోసా భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం ఎన్నో పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్ మాజీ ఎంపీటీసీ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ మాజీ సర్పంచ్ బుదత సుదర్శన్ మాజీ ఎంపీటీసీ సిరిపురం అశోక్ కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్ ఎండి జాఫర్ మామిడి రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ మొగిలి రాజేందర్ తోగిటి నారాయణ ఎట్టెం మల్లేష్ పిట్టల వెంకటేష్ శ్రీనివాస్ రెండ్ల వెంకటేష్ కనుక దినేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జూన్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 20వ వార్డులో 15 లక్షల తో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని యావర్ రోడ్డు 1000 మీటర్లు వెడల్పు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గొల్లపల్లి రోడ్డు వెడల్పు చేసుకున్నామని పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేయటం జరిగిందన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధి లో అందరూ ప్రజా ప్రతినిధులు పాత్ర ఉందని పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం అన్నారు పక్కా ప్రణాళిక తో భవిష్యత్ అవసరాలను ఆలోచన చేసి పట్టణ అభివృద్ధి చేస్తామని యావర్ రోడ్డు వెడల్పు కోసం కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారనీ తెలిపారు పట్టణంలో అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత పాటించాలని అధికారులదే బాధ్యత వహించాల్సి ఉందన్నారు యావర్ రోడ్డు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ



కౌన్సిలర్ అనుమల కృష్ణ హరి అడువాల లక్ష్మణ్ బాలే శంకర్ చెట్పల్లి సుధాకర్ క్యాదాసు నాగయ్య మహేందర్ ఏఈ అనిల్ గిరి శరత్ ప్రభాత్ రాజ్ కుమార్ రవి శంకర్ మాజీ కౌన్సిలర్ లు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాతా శిశు కేంద్రంలో అకాడమీ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు

జగిత్యాల జూన్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల లోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్ ) డైరెక్టర్ డాక్టర్ శివరామకృష్ణ సందర్శించిన అనంతరం తనిఖీలు చేశారు బుధవారం మాత శిశు సంరక్షణ కేంద్రం ను రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) డైరెక్టర్ డాక్టర్ శివరామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్ లోని అన్ని విభాగాలు తనిఖీ చేశారు టీకాలు ఇచ్చే సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం స్పెషల్ న్యూ బార్న్ కేర్ యూనిట్ ను సందర్శించి ప్రత్యేక చికిత్స పొందుతున్న పిల్లలను గమనించారు లేబర్ రూమ్ సౌకర్యాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు తర్వాత



గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఇన్చార్జి సూపరెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ వైద్య సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు ప్రభుత్వ దావాఖానలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రకారం ప్రభుత్వ దవాఖానలో డెలివరీలను ప్రోత్సహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తగిన వనరులను సమకూర్చాలని కోరారు వైద్య సిబ్బంది ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సమయపాలన పాటించి మెరుగైన సేవలు అందించాలని కోరారు ఈసమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ఎన్ హెచ్ఎం డిపిఓ రవీందర్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# మంత్రి ఇలాకా లో ఇళ్ల స్థలాల కొరకు జర్నలిస్టుల బిగ్ ఫైట్.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇవ్వలేని అసమర్థత ప్రభుత్వాలు
## టి డ బ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర జిల్లా నేతల హెచ్చరిక.




కొల్లాపూర్ జూన్ 25(వుదయం ప్రతినిధి)కొల్లాపూర్ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని, ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ, పరిపూర్ణం రామచందర్,జలకంమద్దిలేటి ఎస్.పి.మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య,సీపీ నాయుడు, రమణలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం (కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిత్యం)లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భం గా సంఘం నాయకులు మాట్లాడుతూ... నియోజవర్గం లో జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పట్టణంలో జర్నలిస్టులకు సర్వే నెంబర్ 72లో ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రోసిడింగ్ గతంలో వచ్చిందన్నారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని వారు ఆవేదనలను వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య,కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు.తెలంగాణ రావడానికి విశేష కృషిచేసిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్. తో మాట్లాడి ప్రొసీడింగ్లు ఇచ్చిన విషయం గుర్తు చేశారు .భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు.బిజెపి టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు,కొల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు తమటం సాయికృష్ణ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రిలే నిరాహార దీక్షలను కొల్లాపూర్ లో ప్రారంభించిన జర్నలిస్టులకు బిజెపి పట్టణ శాఖ నుంచి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు . అదేవిధంగా మా పార్టీ తరఫునుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యం లో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం ఏక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళతోనే సాధ్యమవుతుందన్నారు.ఈ సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. వారతం లేకుండా డబ్బులు ఆశించకుండా వాళ్ళు చేస్తున్నటువంటి ఈ సేవకు ప్రభుత్వం కనీసం న్యాయమైన డిమాండ్లకు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలతో పాటు సమాజంలో జర్నలిస్టులు భాగమేనని వారికి జీవించే హక్కులో భాగంగా ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.సామాజిక సేవ లో ముందున్నటు వంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు.పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎప్పుడు మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరఫునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు.పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు రాజేష్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు మాట్లాడారు.ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులు బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని కొల్లాపూర్,ఆర్యవైశ్య సంఘం సుదర్శన్ శెట్టి నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఆకుతోట శేషయ్య శెట్టి,ఆదివాసి ఉప సర్పంచ్ మల్లయ్య కురువయాదవ సంఘం మేకల రాముడు.టిడిపి ఆటో కమిటీ కన్వీనర్ పాలెం సుధాకర్ నాయుడు,సత్యం,రామకృష్ణ, దేవేందర్ నాయుడు, బరిగల సత్యనారాయణ యాదవ్,ఉరి సుధాకర్ లు సందర్శించి జర్నలిస్టులకు తమ మద్దతును తెలియజేశారు.కొల్లాపూర్ పెంట్లవెల్లి పెద్దకొత్తపల్లి చిన్నంబావి మండలాలు నుండి వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు టీవీ జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు.అదే విధం గా వనపర్తి జిల్లా టి డబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జూటూరిరాములు,శ్రీనివాస్ గౌడ్, జాతీయ సంఘం సభ్యులు రమేష్,, రాష్ట్ర సంఘం సభ్యులు పెద్దూరిస్వామి,వనపర్తి జిల్లా నాయకులు వెంకటేష్ గద్వాల జిల్లా జాతీయ సభ్యులు రంగమోని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టు సభ్యులు పాల్గొని శిబిరాన్ని సందర్శించి వారి సందేశాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షల కార్యక్రమం ను విజయవంతం చేసినందుకు,ఇండ్ల స్థలాల మంజూరి కొరకు ఉద్యమించి నందుకు కొల్లాపూర్ జర్నలిస్ట్ టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర జాతీయ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తీన్మార్ మల్లన్న టీం కి స్పందన

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించిన డిపో మేనేజర్
## ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు
## తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు పరశురాం



నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి ) చాలా రోజుల నుండి మా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక నానాతంటలు పడుతున్నామని చదువుకుందామంటే సమయానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆ గ్రామల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాపూర్ గ్రామనికి చెందిన విద్యార్థి తీన్మార్ మల్లన్న టీం ను సంప్రదించగా అధ్యక్షులు పరశురాం నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య తో ఫోన్ లో విద్యార్థులు పడుతున్న బస్సు సమస్యను వివరించాక డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి జిల్లా కేంద్రం లోని మారుమూల గ్రామాలైన మల్కాపూర్, పుల్జాల ,నడిగడ్డ గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు పునరావతం కాకుండా చూసుకోవాలని కోరుతూ డిఏం యాదయ్య కి బస్సు సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య మాట్లాడుతూ విద్యార్థుల బస్సు సౌకర్యం కోసం తమ వంతు కృషి చేస్తామని వారికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తామని అవసరమైనచోట బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఈనెల 27న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశము

నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నాగర్ కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశము జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ గారి ఆదేశాల మేరకు జిల్లా సర్వసభ్య సమావేశమును నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రములో 27వ తేదీన యస్ జే ఆర్ ఫంక్షన్ హాల్ కొల్లాపూర్ చౌరస్తా నందు 3 గంటలకు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయనైనదని జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి తెలిపారు. కావున నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నందు శాశ్వత సభ్యత్వం కలిగిన అందరు సభ్యులు మరియు ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్, లైఫ్ మెగ %బవ%-అసోసియేట్ సభ్యత్వం కలిగిన సభ్యులందరూ సమావేశమునకు హాజరు కావాలని,

ఈ సమావేశము నందు రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి జిల్లా చైర్మన్ గారి సూచనలతో కార్యదర్శి రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుందని, సభ్యులందరూ ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై సూచనలు, సలహాలు ఇచ్చి జిల్లా రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని జిల్లా కార్యదర్శి సి. రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# 27 నుండి పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

**శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ) ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**



నాగర్ కర్నూల్ జూన్ 25(వుదయం ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక విద్యా శాఖ ప్రవేశ పెట్టిన పాలిసెట్-2025అడ్మిషన్లకు విడుదల చేసిన నోటిఫికేషన్ లో బాగంగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఈనెల 27 నుండి ప్రారంభం అవుతుందని బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఎ) ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ కోసం ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 27,28,29 తేదీలలో వారికి కెటాయించిన తేదీలలో కళాశాలలో హాజరుకావాలని సూచించారు.

ం సర్టిఫికెట్ వెరిఫికేషన్ హాజరయ్యే విద్యార్థులు తమ వెంట టిసి ఒరిజినల్, పదవ తరగతి లేదా సమాన అర్హత గల మార్కుల మెమో,బోనఫైడ్ సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, స్థానిక ధృవీకరణ సర్టిఫికెట్, ఆదార్ కార్డు అన్నింటినీ రెండు జతల జిరాక్స్ లతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తమ వెంట తీసుకురావాలని తెలిపారు.

# మంత్రివర్గంలో గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి.

గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ.
మండల గొల్ల కురుమ ప్రతినిధులు.



ఖానాపురం జూన్ 25 వుదయం ప్రతినిధి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారులో గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని మండల గొల్ల కురుమ ప్రతినిధులు ఆబోతు అశోక్ యాదవ్, కోరే సుధాకర్, బూస అశోక్ యాదవ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం కొత్తూరు గ్రామంలో గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న హైదరాబాదులోని ఇంద్రపార్క్లో జరుగు గొల్ల కురుమల ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలని గొల్ల కురుమలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకులు ఆబోతు రాజు యాదవ్, ఆబర్ల విక్రమ్, మర్రి ప్రశాంత్, ఆబోతు రవికుమార్, భాషబోయిన ఐలయ్య, రాధారపు వీరస్వామి, కోరే రాములు, మజ్జిగ రమేష్, బండారు మల్లయ్య, బూస ఐలయ్య, జంగిలి రాజు, కోరే రాము, నాంచారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష

కోదాడ టౌన్ జూన్ 25(వుదయం) తాను తీసుకున్న అప్పు కింద చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ కు చెందిన శ్రీరామ్ కృష్ణ అనే వ్యక్తి నుండి ఉల్లెందుల శంకర్ అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం డబ్బు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పు తిరిగి చెల్లించాలని కృష్ణ కోరగా పట్టించుకొని శంకర్ చివరకు 3లక్షల 50 వేల రూపాయలకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కు బ్యాంక్ లో చెల్లకకపోవడం తో కృష్ణ కోర్టు ను ఆశ్రయించాడు. ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య బుధవారం తీర్పు వెలువరించారు. ఇచ్చిన చెక్కు తాలూకా 3లక్షల 50 వేలు కృష్ణ కు ఇవ్వాలని, చెల్లని చెక్కు ఇచ్చినందుకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో కృష్ణ తరుపున సీనియర్ న్యాయవాది దేవబత్తిని నాగార్జున రావు తన వాదనలు వినిపించారు.

# ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు లబ్ధిదారులకు పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ జూన్ 25(వుదయం ప్రతినిధి): . నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊర్కొండపేట గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇండ్లను రి వెరిఫికేషన్ చేయడం జరిగింది. అనంతరం నర్సరీని పరిశీంచడం, మండల పరిధిలోనే చాలా మంచి నర్సరీగా గుర్తించడం, సంబంధిత పంచాయతీ కార్యదర్శిని, ఫీల్డ్ అసిస్టెంట్, వాచ్ అండ్ వార్డు ను అభినందించడం జరిగింది. వచ్చే సంవత్సరానికి మొక్కలు నాటుటకు గాను క్రొత్తగా 4/7 బ్యాగ్స్ నర్సరీ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ తరుణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హౌజింగ్, శ్రీ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ


# ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గా బానోత్ శ్రవణ్ కుమార్.



నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 25. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జూన్ 22 నుండి 24 వరకు ఆర్మూర్ లో జరుగుతున్న తెలంగాణ ప్రాంత అభ్యాసవర్గలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానా రెడ్డి ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గా బానోత్ శ్రవణ్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. శ్రవణ్ కుమార్ గతంలో హన్మకొండ జిల్లా కేంద్రంగా ఆర్ట్స్ కళాశాల ప్రెసిడెంట్ గా, మరియు ఆర్ట్స్ జోనల్ ఇన్చార్జిగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో వరంగల్ జిల్లా కన్వీనర్ గా నియమించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతినిత్యం విద్యార్థులకు సేవలు అందిస్తానని మరియు అవినీతి అంతం కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

# నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలు పునః ప్రారంభం

నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 25.



నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలనుపునః ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ మాట్లాడుతూ నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆధార్ నమోదు ఉచితం మరియు ఆధార్ లో డెమోగ్రాఫిక్ సవరణలకు 50/- , బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం మరియు 16సం పైబడిన వారికి 100/-,ఆధార్ ప్రింట్ కొరకు 30/- ఛార్జ్ చేస్తున్నట్లు పేర్కొనడం జరిగింది.ఆధార్ కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో సంప్రదించగలరని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి. ఏ రాజన్, ఎం టి ఎస్ రాజు మరియు పోస్టల్ సిబ్బంది ప్రదీప్,సంపత్, షాబుద్దిన్, క్రిష్ణ కిషోర్,నాగేందర్,తిరుపతి,రవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నెంబర్ ప్లేట్ కచ్చితంగా కలిగి ఉండాలి : ఎస్ఐ అనూష



జన్నారం, జూన్ 25(వుదయం విలేకరి) ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్ ను ఖచ్చితంగా కలిగి ఉండాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష పేర్కొన్నారు.జన్నారం పట్టణంలోని కవ్వాల్ చౌరస్తా వద్ద బుధవారం రోజున సాయంత్రం ఎస్ఐ ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ ను ఖచ్చితంగా కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహనానికి సంబంధించిన ఇతర ధ్రువీకరణ పత్రాలను వాహనదారులు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల డ్రగ్స్ దుర్వినియోగ%శీ%పై విద్యార్థులకు అవగాహన.





ఖానాపురం జూన్ 25 వుదయం ప్రతినిధి.
మాదక ద్రవ్యాల డ్రగ్స్ దుర్వినియోగంపై ఆదర్శ పాఠశల విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్లోని విద్యార్థులకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ%శీ% మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ దుర్వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి విద్యార్థులచె ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం ఉపాధ్యాయ బృందంతో కలిసి వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రవికుమార్,పోలీసు కానిస్టేబుల్స్ వీరస్వామి,రమేష్,, సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడుల్లో 30 లీటర్ల గుడుంబా ఒక బైక్ స్వాదినం.



పరకాల జూన్25 (వుదయం ప్రతినిది) పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక, గీసుకొండ మండలం మనుగొండ వద్ద ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన రూట్ వాచ్ లలో పత్తిపాక కు చెందిన బచ్చల ప్రభాకర్ వద్ద నుండి (20) లీటర్లు గుడుంబా ఒక బైక్, సంగెం మండలం నల్లబెల్లి కి చెందిన గుగులోత్ మోహన్ వద్ద నుండి (10) లీటర్లు గుడుంబా ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అనంతరం వారిని తాసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది. ఈ రూట్ వాచ్ ల లో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, సులోచన, సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్, సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.

# లా సెట్ లో రాష్ట్రంలో 36 ర్యాంకు సాధించిన సాయి ప్రణీత



వెల్దండ జూన్ 25 (వు దయం ప్రతినిధి) బుధవారం వెలువడిన లా సెట్ ఫలితాల లో వెల్దండ గ్రామానికి చెందిన పూజారి రాఘవేందర్ శర్మ కమల దంపతుల కుమార్తె సాయి ప్రణీత 36వ ర్యాంకు సాధించింది చిన్ననాటి నుండి కష్టపడి చదివి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, సంతోషం వ్యక్తం చేశారు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సాయి ప్రణితను అభినందించారు న్యాయవాద వృత్తిలో ఉన్నత స్థానం చేరుకోవాలని ఆకాంక్షించారు

# ఉట్నూర్ డిపో బస్సుల తరలింపును ఖండించిన బీఆర్ఎస్వి నేత ధరణి రాజేష్



జన్నారం, జూన్ 25(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఉట్నూర్ మండలం,ఉట్నూర్ డిపోకి చెందిన బస్సులను ఇతర ప్రాంతాలకు తరలించడాన్ని బీఆర్ఎస్వి నేత ధరణి రాజేష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బుధవారం రోజున ఆయన వుదయం ప్రతినిధితో చరవాణిలో మాట్లాడుతూ ఉట్నూర్ ప్రాంతానికి చెందిన గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని ఇలాంటి పరిస్థితుల్లో బస్సుల సంఖ్యను పెంచేది పోయి ఉన్న బస్సులను తగ్గించి ఇతర ప్రాంతాలకు తరలించడం వేరే ప్రాంతాలకు తరలించడమన్నది గిరిజనుల ప్రయాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తరహా చర్యల వల్ల ఉట్నూర్ డిపోలో కృత్రిమంగా బస్సుల కొరత ఏర్పడుతుందని, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని,ఈ తరహా చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పరచడం ద్వారా.. సమగ్ర అభివృద్ధితోపాటు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యమవుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్చెరు మండల పరిధిలోని ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీగా ఏర్పరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా.. ఇంద్రేశం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద ఎత్తున కాలనీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్ తో పాటు నూతనంగా ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు.. అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలు ఏర్పాటయితే పన్నుల భారం పెరుగుతుందని ప్రజలు అపోహలకు గురికావద్దని కోరారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రేశం గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, శివారెడ్డి, హరినారాయణ గౌడ్, నరసింహ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎకరా రైతుకు 19 వేలు బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం.

**రైతులకు రైతు భరోసా రూపాయలు వెంటనే ఇవ్వాలి.**
**బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్.**



నర్సంపేట జూన్ 25వ్రుదయం (ప్రతినిధి): నర్సంపేటలో బి ర్ యస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ 15 వేలు ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ 19 వేలు బాకీ ఉన్నదని అట్టి రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత 2023 - 24 రబీ లో ఒక్కో ఎకరాకు రూ 2500/- ఇవ్వకుండా ఎగ్గోటారు. 2023 - 24 లో వానాకాలంలో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగ్గొట్టారు. 2024 - 25 రబి లో ఒక్కో ఎకరాకు రూ,7500/- ఎగొట్టారు.(3 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరాకు రూ 6000/- వేశారు. మిగత రైతులకు ఎగ్గోటారు.) 2024 - 25 వానాకాలం లో ఒక్కో ఎకరాకు రూ,1500/- ఎగ్గోటారు. మొత్తం నాలుగు సీజన్లకు కలిపి ఒక ఎకరా ఉన్న రైతు కు రైతు భరోసా రూ,19000/-(పంతొమ్మిది వెలు బాకీ ఉన్నారు). ఇట్టి బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు రైతులకు వెంటనే ఇవ్వాలని మండల పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహారాములు, క్లస్టర్ ఇన్చార్జి లు మోతే జై పాల్ రెడ్డి, మోతే పద్మ నాభా రెడ్డి, కోడారి రవి, మోటురి రవి, కందుల రాజి రెడ్డి, సంగెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న డీఈవో, ఇతర విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి.

యుఎస్ఎఫ్ఐ. పి డి ఎస్ యు ఎం ఎస్ ఎఫ్ ఐక్య విద్యార్థి సంఘాలు.



నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 25 నర్సంపేటలోని ఐక్య విద్యార్థి సంఘాలు సమావేశంలో యు స్ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముక రవి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధూ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాధికారులు విఫలమయ్యారని అన్నారు. విద్యాధికారులు యజమాన్యాలు ఇచ్చే మాముళ్ళకు అలవాటు పడి వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మే కాకుండా వారికి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. విద్యకు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ఉన్న వాటిని అమలు చేయడంలో విద్యాధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఫీజులు నియంత్రణ చట్టం ప్రకారం ఫీజులు నిర్ణయించడం విద్యాధికారుల ఆధ్వర్యంలో జరగాలి కానీ ప్రైవేటు విద్యాసంస్థలు మాత్రం ప్రతి సంవత్సరం 25 నుంచి 30% ఫీజులు పెంచుకుంటున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం సరికాదని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు బుక్స్ డ్రస్సుల పేరుతో వేల రూపాయలను వసూలు చేస్తూ విద్యా కేంద్రాల్లో షాపులు పెట్టి మరి నడుపుతున్న అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాధికారులపై వారి విధుల పట్ల విచారణ జరపడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య, నారాయణ, రాహూస్ విద్యా సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో కూడా వెలుస్తున్నాయంటే విద్యాధికారులు ఏ స్థాయిలో వారికి వత్తాసు పలుకుతున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. తక్షణమే శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు స్వాతిక, కీర్తన, అలేఖ్య, సిద్దు, ప్రభాస్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలు పునః ప్రారంభం

నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 25.




నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను పునః ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ మాట్లాడుతూ నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆధార్ నమోదు ఉచితం మరియు ఆధార్ లో డెమోగ్రాఫిక్ సవరణలకు 50/- , బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం మరియు 16సం పైబడిన వారికి 100/-,ఆధార్ ప్రింట్ కొరకు 30/- ఛార్జ్ చేస్తున్నట్లు పేర్కొనడం జరిగింది.ఆధార్ కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో సంప్రదించగలరని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి. ఏ రాజన్, ఎం టి ఎస్ రాజు మరియు పోస్టల్ సిబ్బంది ప్రదీప్,సంపత్, షాబుద్దిన్, క్రిష్ణ కిషోర్,నాగేందర్,తిరుపతి,రవి, అనూష తదితరులు పాల్గొన్నారు.